ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 363 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 10 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## రాహుల్ ఆదేశాలతో
# కులగణన చేపట్టాం



మోడీతో దేశానికి తీవ్ర నష్టం
ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

**అహ్మదాబాద్,ఏప్రిల్9(ప్రభాత ఉదయం):** ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు.

## పెట్రోల ధరలతో
# కేంద్రం ఆర్థిక దోపిడీ


సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్9(ప్రభాత ఉదయం):** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు.

# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం
మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్9(ప్రభాత ఉదయం): భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు-చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# గృహవినియోగదారులకు శుభవార్త

మరింత తగ్గనున్న ఈఎంఐ భారం
ఆర్‌బీఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం



హైదరాబాద్,ఏప్రిల్9(ప్రభాత ఉదయం): రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టే వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు-పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ ఫిబ్రవరి నెల ప్రయోజనాన్ని ఇప్పటికీ బ్యాంకులు తగ్గించకపోతే మే నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు.

# నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా

జలమండలి ఎండి అశోక్ రెడ్డి
తక్షణమే మోటర్ సీజ్...
కనెక్షన్ కట్
సప్లై సమయంలో
లైన్ల వారిగా తనిఖీలు
రంగంలోకి లైన్ మెన్ నుంచి
ఎండీ వరకు
నల్లా నీటి సరఫరాలో 'లో-
పెషర్'కు చెక్...
టార్గెట్ 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్'
కార్యాచరణ
ఏప్రిల్ 15 నుంచి
వాటర్ స్పెషల్ డ్రైవ్






**ఖైరతాబాద్, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం)** నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో ఓ అండ్ ఎమ్ సీజీఎం, జీఎం లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఎండీ మాట్లాడుతూ... జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృథా చేయకూడని విజ్ఞప్తి చేసారు. అలాగే నల్లలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలి ప్రత్యే దృష్టి సారించింది. ఇప్పటి వరకు తాగునీరు సరఫరాలో ఎలాంటి కొరత లేనప్పటికి కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్

..మిగతా 2లో

## దేశానికి ఆదర్శంగా
# తెలంగాణ కులగణన

కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం
అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్



**అహ్మదాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం):** కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం




# రాజ్యాంగ పరిరక్షణ మన ధ్యేయం

## రాజ్యాంగాన్ని మార్పులు చేస్తానంటే ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోము

## కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

## మోడీ పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు

## కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం) రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని రాజ్యాంగ మార్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ తెలిపారు. ఏఐసిసి ఇచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అక్కడినుంచి కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి పట్నం సునీత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ ఉజ్మా షాకీర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమన్నారు. మహాత్మా గాంధీని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని అవమానిస్తూ కేంద్ర హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. రాజ్యాంగ పరిరక్షకులు గా ఉండాల్సిన మోడీ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు.ఈ కార్యక్రమం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి తీసుకెళ్తామన్నారు. సంవత్సరం పాటు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బి బ్లాక్ పటోళ్ల నాగిరెడ్డి, తూము వేణు ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండగులు యాదగిరి, పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మరియు డివిజన్ అధ్యక్షులు మరియు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ యూత్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, మరియు సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ మరియు బీసీ సెల్ నాయకులు , మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# శివ భక్త మార్కండేయ స్వామి ప్రధాన ద్వార గడప పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్



కూకట్‌పల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం) సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శివభక్తా మార్కండేయ స్వామి దేవాలయంలో కీర్తిశేషులు జిల్లా సహదేవ్ జ్ఞాపకార్థం విరాళంగా దేవాలయ ప్రధాన ద్వారము, గడపను ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన జిల్లా గణేష్ అందించారు. ఇందులోభాగంగా వారి కుటుంబ సమేతంగా బుధవారం గర్భగుడిలో గడప రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో కొండపాక గ్రామ పద్మశాలి సంగం అధ్యక్షులు మంతెన నాగరాజు, మామిడాల వెంకటేశం, రవి, యాదగిరి, నవీన్, నాగరాజు, పద్మశాలి కులబంధువులు పాల్గొన్నారు.౦




# బాటసారులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి

## కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం) చలివేంద్రాలు పెట్టడం వల్ల బాటసారిలకు ఎంతో ఉపయోగపడతాయని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం జనసైనికులు సలాది శంకర్, పుప్పాల అంజి, సుంకర సత్యసాయి ల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం లోని రమ్య గ్రౌండ్ సెంటర్ వద్ద కేపిహెచ్బి మూడవ ఫేజ్లో లో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రం ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా మోతెపల్లి భరత్ కుమార్, తోట రమేష్, అట్లూరి దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగ ప్రేమ కుమార్ మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలుగా రమ్య గ్రౌండ్ సెంటర్లో చలివేంద్ర ద్వారా వేసవి ఎండలలొ అలసిన బాటసారులకు మజ్జిగ, చల్లటి నీరు అందించిన జన సైనికుల సేవా దృక్పదమునకు అభినందిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ని అన్ని డివిజన్ లలొ ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, నాగేంద్ర, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, భరత్, రాము, సుబ్బు, వాసు, స్వామి, దొరబాబు, పోలేబోయిన శ్రీనివాస్,మండల రమేష్, పులగం సుబ్బు, వీర మహిళలు యాల్లా శిరీష, అనిత, గాలి తదితరులు పాల్గొన్నారు.

# రమావత్ లక్ష్మి మృతి చెందడం బాధాకరం



నల్గొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం) నల్లగొండ జిల్లా డిండి మండలం జేత్యతండాకు చెందిన రమావత్ లక్ష్మి మృతి చెందడం బాధాకరమని గిరిజన సంఘాల నేతలు పేర్కొన్నారు... రమావత్ లక్ష్మి కు భర్త రమావత్ బధ్యనాయక్ , ముగ్గురు కుమారులు రమావత్ సేవ్యా నాయక్, బాలు నాయక్, రవి నాయక్ లతో పాటు ఇద్దరు కూతుళ్లు బుజ్జి ,చిట్టి లను కలిగి ఉన్నారు..నిత్యం బంజారా సాంస్కృతి సాంప్రదాయంలో భాగమై బంజారా వేషధారణతో తమ జీవితాంతం జీవించారని వారి ఆదర్శంతో మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొనియాడుతూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు..

# నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా

మొదటి పేజీ తరువాయి...

(తక్కువ ఒత్తిడి)తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్‌గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరఢా ఝులిపించాలని నిర్ణయించింది. జరిమానాలు, మోటర్ సీజ్‌కు సిద్దమైంది. కొందరు నల్లా లకు మోటర్లు బిగిస్తుండటంతో 60 శాతం కనెక్షన్ దారులకు హైప్రెషర్‌తో సమృద్ధిగా నల్లా నీరు సరఫరా, మోటరు లేని 40 శాతం వినియోగదారులల్లో 20 శాతం సాధారణంగా, మరో 20 శాతం లో%-%ప్రెషర్‌తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసీసీ)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా.. లో ప్రెషర్ ఫిర్యాదుల తాకిడి ఎగబాగుతుండంతో ఇటీవల జలమండలి వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా ఆరా తీసింది.

నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి ప్రెషర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్‌లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హైస్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్‌దారులకు నీటిసరఫరా అంతంతమాత్రంగా తయారైనట్లు బయటపడింది. నల్లా లకు బిగించే సాధారణ మోటర్లు ఆన్ చేస్తే పనిచేస్తుండగా, ఆటోమెటిక్ మోటర్లు నల్లా సరఫరా ప్రారంభంకాగానే ఆటోమెటిక్‌గా పనిచేయడం ప్రారంభిస్తుండటంతో మిగితా కనెక్షన్లకు ప్రెషర్ కూడిన నీటి సరఫరా సమస్యగా తయారైంది.



### జూమ్ మీటింగ్‌ల ద్వారా ఆదేశాలు:

జలమండలి ద్వారా సరఫరా జరిగే నల్లా నీరు లో ప్రెషర్‌తో కాకుండా ఎప్పటిక మాదిరిగానే సరఫరా జరిగే విధంగా జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రెండు రోజుల క్రితం లో ప్రెషర్ ఫిర్యాదులు అధికంగా గల ఓ అండ్ డివిజన్ 6లోని సుమారు 110 లైన్‌మెన్లతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. లో ప్రెషర్ నీటిసరఫరా కారణాలను అడిగి తెలుసుకున్నారు.

గతంలో నీటి సరఫరా, ప్రస్తుతం నీటి సరఫరా ఎంజీడీలు, సమయాల్లో ఎలాంటి తేడా లేనప్పటికి కొన్ని కనెక్షన్‌కు 80 శాతం నీరు, మరికొని కనెక్షన్లకు 20 శాతం నీరు సరఫరా కావడమేమిటని ప్రశ్నించారు. మోటర్లు బిగించే నల్ల కనెక్షన్ల దారులను గుర్తించి, తక్షణమే మోటర్లను సీజ్ చేసి జరిమానా విధించాలని సూచించారు.

అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో కార్యాచరణ ప్రకటించారు.

### నాలుగు దశలుగా తనిఖీలు:

వేసవిలో 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్దమైంది. నల్లా నీటి సరఫరాలో లో ప్రెషర్‌కు చెక్ పెట్టి సాధారణ స్థాయి వత్తిడితో నీటి సరఫరా జరిగే విధంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో ఈ నెల 15(మంగళవారం) నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ అమలు శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో నల్లానీటి సరఫరా సమయంలో లైన్‌మెన్ నుంచి ఎండీవరకు పర్యటించి తనిఖీలు నిర్వహించనున్నారు. వేసవి ముగిసే వరకు అకస్మిక తనిఖీలు కొనసాగనున్నాయి.

-మొదటిదశలో లైన్‌మెన్లు వాటర్‌వాల్వ్ తిప్పగానే సరఫరా చేసే లైన్లలో కనెక్షన్ టూ కనెక్షన్ పరిశీలించి వాటర్ ప్రెషర్, మోటర్ల వినియోగాన్ని గుర్తిస్తారు.

-రెండో దశలో మరుసటిరోజు (రోజు విడిచి రోజు) సెక్షన్ మేనేజర్ అదే లైన్‌లో నల్లా నీటిసరఫరా.. మోటర్ల వినియోగాన్ని గుర్తించి నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి తక్షణమే మోటర్ సీజ్ చేస్తారు.క్యాన్ నెంబర్‌ను బ్లాక్ లిస్టులు పెడుతారు. ఆ తర్వాత లైన్ల వారిగా (క్యాన్‌నెంబర్ల జాబితా)తో 'మోటర్ ఫ్రీ టాప్‌వాటర్' లైన్లుగా జీఎంలకు ఆన్‌లైన్ నివేదిక సమరిస్తారు.

-మూడో దశలో మేనేజర్ల నివేదిక ఆధారంగా జీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్లను ర్యాండమ్‌గా పరిశీలించి సంతృప్తి వ్యక్తమైతే సీజీఎంలకు నివేదిక సమర్పిస్తారు. అక్కడ నుంచి డెరెక్టర్, డైరెక్టర్‌నుంచి మేనేజింగ్ డైరెక్టర్ లాగిన్ కు రోజువారిగా ఆన్‌లైన్ నివేదిక సమర్పిస్తారు.

-నాలుగో దశలో ఆ నివేదికలను బట్టి క్రాస్ చెక్ కోసం సీజీఎం, డైరెక్టర్, ఎండీలు క్షేత్ర స్థాయిలో ర్యాండమ్‌గా తనిఖీలు నిర్వహిస్తారు. జరిమానాలు విధించడం, మోటర్లు సీజ్ చేయడంకొనసాగిస్తారు.

### తప్పుడు నివేదిక సమర్పిస్తే... :

మోటర్ ఫ్రీ టాప్ వాటర్ సర్వేలో ఏ స్థాయిలో కూడా సమగ్ర పరిశీలన జరపకుండ తప్పుడు నివేదిక సమర్పిస్తే మాత్రం ఆ స్థాయి అధికారి పనితీరు అంచనా వేసి ర్యాంకింగ్ విధించడంతోపాటు మోమోను జారీ చేయాలని జలమండలి నిర్ణయించింది. అదేవిధంగా ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసే డ్యాష్ బోర్డులో ఆన్‌లైన్ ఆధారంగా ప్రతిరోజు నివేదికలను పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వాటర్ వాల్స్‌ను జియోట్యాంగింగ్ చేసి ఆన్‌లైన్ లాగిన్‌కు అనుసంధానం చేశారు. సెక్షన్‌నుంచి ఎండీ వరకు పర్యవేక్షించేందుకు వెసులు బాటు కల్పించారు.

### ప్రత్యేకమైన యాప్ రూపకల్పన..:

నీటి నల్లాలకు మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారికి జరిమానా విధించడానికి, జలమండలి సరఫరా చేస్తున్న నీటిని తాగు నీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వృధా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించారు.

రెండు రోజుల్లో ఈ యాప్ ని జీఎంనుంచి క్షేత్ర స్థాయిలోని లైన్ మెన్ల వరకు అందరికి అందుబాటులోకి తెస్తారు. వీరు ఆ ప్రాంతాల్లో ఇల్లీగల్ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వృధా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటో తో సహా యాప్ లో అప్లోడ్ చేయడం.. సదరు కనెక్షన్ గుర్తించి ట్యాగ్ చేయడం తో వెంటనే ఆ కన్స్యూమర్ కనెక్షన్ నెంబర్ పై జరిమానా మంజూరు చేయడంతో సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుంది. అలాగే ఈ మొత్తం వచ్చే నెల బిల్ లో చెల్లించేలాగా రూపొందించారు. అనంతరము రెండో దశలో నీటి సంరక్షణ కోసం చేసేందుకు ఏ పౌరులకు సైతం వాలెంటర్ గా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తారు.

### నల్లా మోటర్ బిగించడం చట్టరీత్యా నేరం ..!

**అశోక్ రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్,జలమండలి**

మహా నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నాం. అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు విధిస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరి వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తాం. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు పెడుతాం. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దు. ఒకవేళ తక్కువ ప్రెషర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ- ఆపరేషన్ డైరెక్టర్ -2 వివిఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

మొదటి పేజీ తరువాయి...

చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు.

# పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



కొత్తకోట, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం) పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మండల కేంద్రంలోని దండుగడ్డ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు చూసి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీలు తమ ఆరోగ్యం పై దృష్టి సారించి హిమోగ్లోబిన్ శాతం మెరుగు పరచుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు సైతం తమ ఇంట్లో గర్భిణులకు పోషకాహారాన్ని అందించి, ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే పట్టాలని, అలా ఇవ్వాలంటే తల్లి కూడా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు రోగాల బారిన పడకుండా పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.

### నాణ్యమైన సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలి

పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.

అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

కొత్తకోట మండల కేంద్రంలోని భగీరథ చౌరస్తాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.

వరి కొనుగోలు కేంద్రంలో వచ్చే రైతులకి అన్ని రకాల ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చినప్పటి నుంచి ఎప్పటికప్పుడు తేమ శాతం రిజిస్టర్లలో రాయాలన్నారు. ధాన్యంలో తాలు తొలగించేందుకు ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ శ్రీనివాసులు, సహకార శాఖ సిబ్బంది నరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



ఈ నెల 14న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమ ంలో పాల్గొనడానికి రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ కు ఆహ్వానం అందజేస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ప్రతనిధులు

- బుద్వేల్, ప్రభాత ఉదయం



# చిన్నోనిపల్లి అర్ అండ్ అర్ సెంటర్‌పై చిన్న చూపు

## డ్రైనేజి నిర్మాణంతో పంట పొలాలోకి మురుగు నీరు

## పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం)గట్టు మండలంలో సాగునీటి అవసరాల కోసం గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ చేపట్టిన చిన్నోన్నిపల్లి రిజర్వాయర్ పైన ప్రభుత్వం చిన్న చూపు చూపెడుతోందని విమర్శలు వస్తున్నాయి. రిజర్వాయర్ కింద చిన్నోనిపల్లి గ్రామంతో పాటు ఇందువాసి, బోయలగూడెం, చాగదోణ, లింగాపురం గ్రామాలోని భూములు ముంపునకు గురయ్యాయి. భూనిర్వాసితులు అర్ ఆండ్ అర్ సెంటర్‌లో తాత్కాలికంగా ఇండ్లు, గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారు. అర్ ఆండ్ అర్ సెంటర్ మౌళిక వసతులు కల్పించాల్సిన అధికారులు అభివృద్ధి పనులు గాలికి వదిలేశారని అరోపణలు వినిపిస్తున్నాయి. అర్ అండ్ అర్ సెంటర్ లో నిర్మించిన ఔట్ ఫ్లో డ్రైనేజీ కాలువ చాల చిన్నదిగా ఉండటంతో వర్షపు నీరు, మురుగు నీరు పంట పొలాల్లోకి వచ్చి పంటకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. డ్రైనేజి మురుగు నీరు పారెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ సంబంధిత ఆర్ అండ్ ఆర్ ఇరిగేషన్ అధికారులకు, పలు మార్లు విన్నవించుకున్న సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ఉన్నత ఆదికారులు స్పదించి డ్రైనేజి కాలువ నీరు నిల్వకుండా ఊరు అంచున ఉన్న పంట పోలాల పై మురుగు నీరు పారకుండ చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

# గావ్ చలో... ఘర్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్ జీ ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు నల్లింగ్ రమేష్


మైలార్దేవుపల్లి డివిజన్‌లో జరిగిన బీజేపీ క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్


ఉప్పర్‌పల్లిలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వై శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి తదితరులు

బుద్వేల్, ఏప్రిల్ (ప్రభాత ఉదయం) : బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న గావ్ చలో... ఘర్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ జీ, రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజూపాల్ గౌడ్ లు అన్నారు. అత్తాపూర్ డివిజన్ క్రియాశీలక కార్యకర్తల సమావేశం బుధవారం హైదర్ గూడ లోని పార్టీ కార్యాలయంలో జరిగింది. బడులు, గుడులు ఉన్న ప్రాంతాలలో కార్యకర్తలు స్వచ్ఛ సర్వేక్షన్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్, కార్పోరేటర్ మోంద్ర సంగీత గౌరీశం కర్. నాయకులు టి.ఆంజన్ కుమార్, ఎన్.మల్లారెడ్డి, వై.శ్రీధర్, ఎం.కొమురయ్య, కాడెం సుదాకర్, రాచూరి రాజశేఖర్, నల్లింగ్ రమేశ్, జయానందరెడ్డి, విజయ్ కుమార్ , బాలెరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మైలార్దేవుపల్లిలో....**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను బూత్ స్థాయిలో ప్రజలకు వివరించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీజేపీ ప్రభుత్వం సాదించిన ట్రిబుల్ తలాక్, 370 ఆర్టికల్, ఈ మధ్య కాలంలో సాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు తో పాటు బీజేపీ చేపడుతున్న, చేపట్టబోయే ప్రతి పథకాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, నాయకులు జోగి రవి, సి.బుచ్చిరెడ్డి, ఎన్.జగన్. పి.సంతుగౌడ్, సీహెచ్ వెంకటరమణ గుప్తా, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

ఈ నెల 15వ తేదీ వరకు పార్టీ ఇచ్చిన కార్యచరణను ప్రతి ఒక్కరు విజయవంతంగా కొనసాగిం చడానికి కృషి చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి లు అన్నారు. బుధవారం ఉప్పర్ పల్లి లో జరిగిన సమావేశంలో మాట్లాడుతు, ఈ నెల 10న శివరాంపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరణ, 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహణ. 12న హనుమాన్ జయంతి కార్యక్రమం, 13న బుద్వేల్ బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుంచి రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ, 14న భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుందన్నారు. వీటన్నింటిని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వేముల మల్లేశ్, కె.హరికిషన్ జీ. కోరని క్రాంతి, ఎస్.విఠల్, కీర్తి శ్రీనివాస్, బండారి బాలక్రిష్ణ, గోనె శ్రీకాంత్రెడ్డి, కె. మల్లేశ్ వారి, ఆర్.రాకేశ్ గౌడ్, యు.పవన్ తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్‌లో పూలే జయంతి ఉత్సవాలకు

## మార్గదర్శి పోతురాజు యాదయ్య

**కృషి హై స్కూల్‌తో పాటు రాజేంద్రనగర్ లో స్వంత ఖర్చులతో పూలే విగ్రహాల ఏర్పాటు**



బుద్వేల్, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ సర్కిల్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలకు బుద్వేల్‌కు చెందిన పోతురాజు యాదయ్య మాదిగ మార్గదర్శి అని చెప్పవచ్చు. ఆయన చేసిన ఆలోచనలతోనే నేడు పూలే జయంతి ఉత్సవాలు రాజేంద్రనగర్‌లో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరగడానికి నాంది పలికింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఇదీ చరిత్ర :**

ప్రస్తుతం శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ (ఏ ఈ ఓ)గా పనిచేస్తున్న పోతురాజు యాదయ్యకు మొదటి నుంచి దేశభక్తి ఎక్కువే. బుద్వేల్ లోని ఆయన నివాసంలో స్వాతంత్ర పోరాట యోధులు, దేశభక్తులు, మహనీయుల చిత్రపటాలన్నీ ఉండడం గమనిస్తే ఆయనలో ఉన్న దేశభక్తి ఎట్టిదో అర్థమవుతుంది. పోతురాజు యాదయ్య మాదిగ ప్రస్తుతం శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయానికి నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

**మొదటగా కృషి హైస్కూల్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు :**

పోతురాజు యాదయ్య మాదిగ మొదటగా కృషి హై స్కూల్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ తరువాత రాజేంద్రనగర్ లో కూడా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని ఆలోచన కలిగి బస్తీ పెద్దలైన కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి .శ్రీరాములు, దివంగత వీర్లపల్లి రామ్మోహన్ తో చర్చలు జరిపి రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు భాగంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత తన మిత్రులైన క్యాసారం శంకర్ రావు మాదిగ, అప్పారెడ్డిగూడెం భీమయ్య లతో కలిసి చర్చించి విగ్రహం ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. దిమ్మె ఏర్పాటులో కొంతమేరకు పైన పేర్కొన్న పేర్లు గలవారు సహకరించినప్పటికీ పూర్తిస్థాయిలో పోతురాజు యాదయ్య మాదిగనే ఖర్చు పెట్టుకుని దిమ్మెను ఏర్పాటు చేశారు. ఆ తరువాత పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేడు ప్రతి ఏప్రిల్ 11వ తేదీన ఘనంగా రాజేంద్రనగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించడానికి పోతురాజు యాదయ్య మాదిగ మార్గదర్శిగా నిలిచారని చెప్పవచ్చు.

## రాజేంద్రనగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రారంభించింది కె కృష్ణమాచారి


కె కృష్ణమాచారి

బుద్వేల్, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లో మొట్టమొదటగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించింది కే కృష్ణమాచారి యే అని చెప్పవచ్చు. పూలే జయంతిని ఎవ్వరు చేయని రోజులలో రాజేంద్రనగర్ లో ఆయన చిత్రపటాన్ని ఎన్ ఐ ఆర్ డీ ఆర్ఛ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు పెట్టి జయంతి ఉత్సవాలను నిర్వహించిన ఘనత కే కృష్ణమాచారికి దక్కుతుంది. ఆ తరువాత పూలే విగ్రహం ఏర్పాటు చేయడం, ప్రతి యేట పులే జయంతి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందుకే కృష్ణమాచారి నేను వ్యవస్థాపక అధ్యక్షున్నీ అని చెప్పుకుంటారు. నిజమే మరి ఎవరు చేయని రోజులలోనే కృష్ణమాచారి ముందుకు వచ్చి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారంటే ఆయనలో పూలే పట్ల ఉన్న ప్రేమ, అభిమానాలు ఎంతగా ఉన్నాయో తెలుసుకోవచ్చు. పూలే జయంతి వేడుకల సందర్భంగా ఈ కథనం.

### వ్యవసాయ విశ్వవిద్యాలయం

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**


ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ . చిత్రంలో ఉద్యోగ సంఘం నేత ఎం శ్రీనివాస్ యాదవ్

బుద్వేల్, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందితో పాటు టైం స్కేల్ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర సిబ్బంది సంఘం సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ ల మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

**ఉద్యోగుల సమస్యల సాధన కోసం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిరంతర కృషి : ఎం.శ్రీనివాస్ యాదవ్ :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (అధికారిక) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్ తెలి పారు. ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమోషన్లు కల్పించాలని సూచించారు. అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లందరికి 12, 18, 24 సంవత్సరాల కు ఇవ్వాల్సిన స్కేల్ ల ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా, పరిశోధన సంస్థలలో ఉన్న వర్సిటీ క్వార్టర్లను బాగు చేసి సిబ్బందికి వాటిని కేటాయించాలన్నారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న క్వార్టర్లలో మంచినీటి సౌకర్యంతో పాటు కరెంటు సౌకర్యాలను మెరుగు పరచాలన్నారు. టైం స్కేల్ ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో గ్ర్యాట్యూటీగా రూ. 3లక్షలు ఇవ్వడానికి వర్సిటీ ఉన్నతాధికారులు ముందుకు రావడం సంతోషకరమని, అదే సమయంలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2లక్షలను వారి కుటుంబ సభ్యులకు ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్సిటీ లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల వారికి ప్రమోషన్లు, రెక్వెస్ట్ ట్రాన్ఫర్లు చేయాలన్నారు. ఉద్యోగుల మెడికల్ ఇన్సూరెన్స్ కోసం ఒక్కోక్క ఉద్యోగికి రూ. 16వేల చొప్పున ఇచ్చినట్లయితే మిగతా మొత్తాన్ని కలుపుకుని మేము చేసుకుంటామన్నారు. 10 సం వత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్టు లేబర్లకు టైం స్కేల్ ఉద్యోగాలను ఇవ్వాలన్నారు.

**నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ :**

వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను ప్రకటిస్తు సర్వ సభ్య సమావేశంలో తీర్మాణం చేశారు. ఇక ముందు ప్రకాశ్ గౌడ్ ఉద్యోగుల పక్షాన పోరాడుతారన్నారు.

**ఈ నెల 11న ఎలక్షన్ ఆఫీసర్ లతో సమావేశం**

వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీటింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ కోసం ఈ నెల 11న ఉద్యోగ సంఘం నేతలతో వర్సిటీ నియమించిన ఎలక్షన్స్ నిర్వాహణ అధికారులు డాక్టర్ శ్రీధర్, సహ అధికారి డాక్టర్ లతీఫ్ లు సమావేశం కానున్నారని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆ రోజున ఎన్నికల తేదీలు ప్రకటించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో టిఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేని ముజీబ్, రాజేంద్రగగర్ తాలుకా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కరణం యాదయ్య ముదిరాజ్, ఎం. ఎ నయీమ్, జి. అంజయ్య గౌడ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎస్.జయరాం, వి.యాదగిరి, ఎస్ కె నజీర్, పరమేశ్వర్, రవీందర్ రెడ్డి, సులోచన, సుమలత, సునీత, రమేశ్. సంపత్ తదితరులు పాల్గొన్నారు.


నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ యాదవ్

## రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం పక్కా

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం)రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పార్టీ విడిచి వెళ్లిన వారి స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభను పురస్కరించుకొని బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులకు నిరంజన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లు రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ ఒకే గొడుగు కింద పనిచేసే పార్టీలని విమర్శించారు. వారి టార్గెట్ అంతా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గ్రామగ్రామాన సమావేశాలు, సోషల్‌మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలు, ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. 25 ఏండ్ల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరారు. తెలంగాణ ఆస్తి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్14 ఏండ్ల ఉద్యమ చరిత్ర, 10 ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా మారిందని అన్నారు. కానీ కొంతమంది కుట్రలు, కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయినప్పటికీ ప్రజల్లో కేసీఆర్, బీఆర్ఎస్‌కు అభిమానం తగ్గలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. అబద్ధపు హామీలు ఎరవేసి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమేనని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఆక్రోశంతో ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఓటమి తప్పదని భావించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలను వాయిదా వేస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ప్రజలు ఓటు వేసి బాధపడుతున్నారని అన్నారు. కేసీఆర్ విలువ, బీఆర్ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చిందని అన్నారు. తెలంగాణ సమాజం ఎప్పటికీ కాంగ్రెస్‌ను నమ్మదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసు హన్మంతునాయుడు, మాజీ జడ్పీటీసీ, బాసు శ్యామల హనుమంతు నాయుడు,మాజీ ఎంపీపీ మనోరమ్మ,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,విజయ్ కుమార్,పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావు,మోనేష్,ఆతుకూరి రెహమాన్,డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,మాజీ ఎంపీటీసీలు బీచుపల్లి,ఎస్.రాము నాయుడు,కురవ పల్లయ్య,%తీం% వెంకటేష్, వెంకటేష్ నాయుడు,ఎండి.మాజ్,బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు టవర్ ముక్బాల్,శ్రీ రాములు, కృష్ణ రెడ్డి,తిరుమలేష్,బాసు గోపాల్,సామెలు,కంగారు తిమ్మప్ప,రాజు,వాల్మీకి నాగరాజు,మద్దిలేటి,నరసింహులు, మాజీ సర్పంచ్,ఎంపీటీసీ లు,వార్డ్ మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు,మరియు తదితరులు పాల్గొన్నారు.


పౌష్టిక పోషణ కార్యక్రమంలో పాల్గొన్న ఐ సీ డీ ఎస్ శేరిలింగంపల్లి సీడీపీఓ కవిత, సూపర్ వైజర్ పద్మజ తదితరులు


## పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి

బుద్వేల్, ఏప్రిల్ (ప్రభాత ఉదయం) పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఫౌష్టికాహారాన్ని అందించాలని శేరిలింగంపల్లి ప్రాజెక్టు సీడీపీఓ కవిత అన్నారు. లక్ష్మీగూడ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత మాట్లాడుతూ, బిడ్డ జీవితంలో వెయ్యి రోజుల వ్యవధి జీవిత కాల ఆరోగ్యానికి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాలు, గుడ్లు, ఆకు కూరలు, మాంసకృతులు, పప్పు దినుసులు, ఐరన్ మాత్రలు, విటమిన్స్, ప్రోటిన్స్ ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలిం తలకు సూచనలు సలహాలు అందజేశారు. వ్యాదులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలక్రిష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు వినోద, చంద్రకళ, సాయి ప్రసన్న, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బండ్లగూడ, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం) రిటైర్డ్ ఉద్యోగులంతా కలిసికట్టుగా సంఘాన్ని ఏర్పాటు చూసుకోవడం అభినందనీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెల్లడించారు.. బుధవారం తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కిస్మత్పూర్ శాఖ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిశారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తన సహశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి రామచంద్రరావు, గౌరవ అధ్యక్షులు ఏ సత్తయ్య గౌడ్,ఎం. దశరథ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఏ రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి విట్టలయ్య ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి ఎం భగవాన్ దాస్, కార్యనిర్వహక కార్యదర్శి యస్ స్వామి, కోశాధికారి సిహెచ్ వి మధుసూదన రావు, ఉప కోశాధికారి కే సత్తయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులుగా ఏ నారాయణరెడ్డి, కే అనంతయ్య, అశోక్ రెడ్డి, సి దశరథ్, కేశవరెడ్డి ,అడ్వైజర్లుగా ఎం శంకరయ్య ముదిరాజ్,కె పాండుగౌడ్,బి పాపయ్య యాదవ్,జి గోపాల్ రావు,డి మల్లేష్ ముదిరాజులు ఉన్నారు.


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


బండారి శంకర్

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలి


బుద్వేల్, ఏప్రిల్ 96(ప్రభాత ఉదయం): స్వాతంత్ర్యానికి పూర్వమే బడుగు, బలహీన వర్గాల సం క్షేమం కోసం ఉద్యమించిన నాయకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ లో అయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 11న రాజేంద్రనగర్ లో జరుగనున్న జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిం చడానికి పూలే జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబాలతో కలసి వచ్చి పూలే జయంతి సభను విజయవంతం చేయాలన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన వారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉం దన్నారు.

**పూలే జయంతి ఉత్సవాల కు ఏర్పాట్లు పూర్తి : బండారి శంకర్**

రాజేంద్రనగర్ సర్కిల్ లో ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనం గా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పూలే జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్ని విదాలుగా సహకరిస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఆవరణలో జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బీసీ లు పెద్ద ఎత్తున ఈ సభకు హాజరై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు జయంతి సభకు హాజరు కావాలన్నారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వారు, ఇంటర్, డిగ్రీ చేస్తున్న విద్యార్థులు సైతం పూలే జయంతి వేడుకలలో పాల్గొని వారి జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలన్నారు. ఉత్సవాలకు పూలే జయంతి ఉత్సవ కమిటీ ముఖ్యులు కె.క్రిష్ణమాచారి. డి.సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, కె. రఘుగౌడ్, అడికె అర్జున్, మ డిమాల శ్రీకాంత్, చెరుకు అమరేందర్, జి. అంజయ్య గౌడ్ తదితరులు పూర్తి సహకారం అం దజేస్తున్నారన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం

**పాఠశాలలో స్టేషనరీ అమ్మవద్దు**
**శివరాంపల్లి గౌతమ్ మాడల్ స్కూల్ కు అనుమతులు లేవు**
**సీబీఎస్ఈ అనుమతులు ఉన్న పాఠశాలలో మాత్రమే సీబీఎస్ఈ కరిక్యూలమ్ ప్రకారం బోధనలు చేయాలి: రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**


శంకర్ రాథోడ్

బుద్వేల్, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండలంలో నిబందనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని బుధవారం మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఓ ప్రకటనలో తెలిపారు. కొన్ని పాఠశాలలు తమ పాఠశాలల పేరు చివరన తోకలను తగిలించుకున్నారని, వాటిని వెంటనే తొలగించాల్సిందిగా కోరారు. కొందరు సీబీఎస్ ఈ కరిక్యూలం పురుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. అలాంటి బోర్డులను వెంటనే తొలగిం చాల్సిందిగా తెలిపారు. అనుమతులు లేని పాఠశాలలో తమ పిల్లలను చేర్చవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ మండలంలో సీబీఎస్ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు 11 మాత్రమే ఉన్నాయని, అవి భారతీయ విద్యాభవన్, మహేశ్ విద్యాలయం, గ్రీన్ విచ్ అకాడమీ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సోలిటైర్ స్కూల్, బ్రిగేడ్ హై స్కూల్, ఎడిఫై స్కూల్, గేట్వే స్కూల్, లోటస్ నేషనల్ స్కూల్, ఓలీవ్ మౌంట్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం అన్నారు. పాఠశాలలో స్టేషనరీ అమ్మడానికి అనుమతులు లేవన్నారు. శివరాంపల్లిలోని గౌతమ్ మాడల్ స్కూల్ కు అనుమతులు లేవన్నారు. అనుమతులు ఉన్న పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదం డ్రులకు సూచించారు.



# కార్పొరేట్లకు బ్యాంకు రుణాల రద్దు

## పేద ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం: సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

చెన్నూర్, ఏప్రిల్ 09. (ప్రభాత ఉదయం): సీపీఎం చెన్నూర్ ఏరియా కమిటీ సమావేశం చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎండి కరీం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు 16 లక్షల 30 వేల కోట్లు మాఫీ చేసి, ఆ డబ్బులు రికవరీ కోసం గ్యాస్ సిలిండర్ ధర పెంచి పేదలపై భారాలు వేస్తున్నారని, మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యవసరవస్తుల ధరలు పెంచడం పేదవాడు మరింత పేదవానిగా మారుతున్నాడని, పేదలను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అధిక భారాలు వేసి ప్రభుత్వ ఖజానా నింపుకొని పేదవాన్ని మరింత పేదవానిగా చేస్తున్నారని, గ్యాస్ సిలిండర్ ధర తగ్గించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోడంకి చందు, శ్యామల ఉమారాణి, సిడం సమ్మక్క, బోండ్ల సరిత, నాగజ్యోతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా NSUI ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## చెన్నూరు నియోజకవర్గం NSUI అధ్యక్షులు జలంపల్లి సంజయ్

చెన్నూర్, ఏప్రిల్ 09. (ప్రభాత ఉదయం): ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి పక్షపాతం లేకుండా విద్యార్థులు అందరి పక్షాన పోరాడిన చరిత్ర ఎన్ ఎస్ యు ఐ కి ఉందని తెలియజేశారు, అంతేకాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా విద్యార్థులందరూ పోరాడిన స్ఫూర్తి ఎన్నటికి మరువలేనిదని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో విద్యార్థులకు మరియు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ విద్యార్థుల పక్షాన విద్యార్థులకు రావాల్సిన హామీలను నెరవేర్చడంలో ఎన్ ఎస్ యు ఐ కీలకంగా వ్యవహరిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జాడి రాజేందర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు, మరియు మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రెవెన్యూ పెంచాలి

## ఈడీ మయాంక్ మిట్టల్

ఖైరతాబాద్, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం) జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ జలమండలి అధికారులతో బుధవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ... రెవెన్యూ పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా ఇప్పటీవరకు అధిక బకాయిఉన్న కనెక్షన్లను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రతినెల బోర్డుకు మరింత ఆదాయం సమకూరనుందని ఈడీ తెలిపారు. అలాగే వాణిజ్య కనెక్షన్ల బకాయిలపైన దృష్టి సారించాలని, దీర్ఘ కాలంగా బిల్లులు చెల్లించని వాణిజ్య కనెక్షన్ల నుంచి బకాయిలు వసూలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జలమండలి ఈఎన్సీ- ఆపరేషన్ డైరెక్టర్ -2 విఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం)కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.875 గా ఉందని రోజుకు సుమారు రూ1038 సిలిండర్ లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా రూ.15,57,000 భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు చందు, నరేష్, నంద, హరి గోవింద్, పరుష రాముడు, టి.నరేష్, ఆనంద్, వీరెష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో నడిగడ్డ అభివృద్ధి నోచుకోలేదు

## కేటిదొడ్డిలో గావ్ చలో... బస్తీ చలో



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం)పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ ఏడాది పాలనలో నడిగడ్డ అభివృద్ధి నోచుకోలేదని బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రజక నర్సింహులు అన్నారు. గావ్ చలో... బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కేటిదొడ్డి బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీపాదరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు రజక నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ 6 నుంచి 14 వ తేదీ వరకు జరిగే ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేటి నుంచి బీజేపీ శ్రేణులు ఇల్లు ఇల్లు తిరిగి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తూ, ఏప్రిల్ 14 వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను స్వతహాగా శుభ్రం చేసి, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను తెలుపుతూ ఎస్సీ వార్డులలో చిన్న చిన్న మీటింగ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ....11 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం ఏకధాటిగా పరిపాలన చేస్తూ దేశాన్ని ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందన్నారు. కులమతాలకు అతీతంగా దేశాన్ని పరిపాలిస్తున్న కొంత మంది బీజేపీ పార్టీని మతతత్వ పార్టీ అంటూ ముద్ర వేస్తున్నారని విమర్శించారు. ముస్లిం ఆడపిల్లల కోసం ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసి వారికి స్వేచ్ఛ తెచ్చి వారికి హక్కులను కల్పించారన్నారు. వక్ఫ్ బోర్డ్ చట్టం పై కూడా బీజేపీ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, వక్ఫ్ బోర్డ్ ద్వారా కొంత మంది దానిపై పెత్తనం చేస్తూ వాటి భూములపై కోట్ల రూపాయలను సంపాదిస్తు వక్ఫ్ బోర్డ్ ను భ్రష్టు పట్టించారు అనే ఆలోచనతోనే వక్ఫ్ భూముల్లో ముస్లింలు షియాలు, సున్నీలు మాత్రమే అనుభవిస్తున్నారని అందుకే ముస్లింల ఉన్న అన్ని సామాజిక వర్గాలను భాగస్వామ్యం చేసే విధంగా ఏర్పాటు చేస్తూ వక్ఫ్ బోర్డ్ ఫలాలను అందరికి చేర్చాలనే తప్పా వాటినీ లాక్కోలని ఆలోచన చేయడం లేదని తెలిపారు. బీజేపీ శ్రేణులు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలని తెలిపారు. 30 ఏళ్ల ఎస్ సి వర్గీకరణ పోరాటలాకు అండగా నిలిచి సమస్యను తీర్చిన ఘనత బీజేపీ దే అన్నారు.గతంలో 40 నుంచి 50 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ ఎందుకు ఎస్ సీ వర్గీకరణ కు ముగింపు ఎందుకు చేయ్యలేదో అర్థం చేసుకోవాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో సమస్యలను భూచిగా చూపి మతాల మధ్యలో చిచ్చు పెడుతూ ఓట్లను దండుకొని అభివృద్ధి ని అస్థిరపరచిందని మండిపడ్డారు. రాష్ట్రం లో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 6 గ్యారెంటీ లు అమలు చేయ్యకుండా డైవర్ట్ రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కూడా ప్రజల్లో చర్చ చేయాలని తెలియజేశారు. అప్పటి మంత్రిగా పని చేసిన డీకే అరుణ చేసిన అభివృద్ధి పై కూడా మాట్లాడుతూ అరుణ పాలనలో నడిగడ్డ స్వర్ణయుగంగా మారిందని 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నడిగడ్డ అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నడిగడ్డ ను నట్టేట ముంచేశాయని అన్నారు. గట్టు ఎత్తిపోతల పథకం అంటూ నోరూరిస్తూ ఓట్లు దండుకొని గెలిచి 3 సార్లు శిలాఫలకాలపై పేర్లు తప్పా ప్రాజెక్టుల పై చిత్తశుద్ధి లేదు అని ఆరోపించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇంచార్జ్ చిత్తారి కిరణ్ మండల బిజెపి అధ్యక్షులు జి. శ్రీపాద రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిమి రెడ్డి, నాయకులు భీం రెడ్డి, సూర్య కాంతరెడ్డి, నాగి రెడ్డి , మైలగడ్డ రాములు, కృష్ణకాంత్, వీరేష్, కొండయ్య, జయ గౌడ్, వచ్చా నాయక్, రాఘవేంద్ర, పూజారి మహదేవ్, రంగాపురం కృష్ణ ,ముని, మశప్ప, వివిధ గ్రామాల నుండి వచ్చిన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

## నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగాఎన్ ఎస్ యు ఐ నిలుస్తుంది గొల్ల జాన్



కూకట్‌పల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత ఉదయం) ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిపిఎల్ చౌరస్తా లో విద్యార్థి నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యూ.ఐ స్థాపకులు, భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్.ఎస్.యూ.ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసిందనీ,ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలిఅని అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండాగా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్ ఎస్ యు ఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ చారిత్రాత్మక రోజున, విద్య,సమానత్వం మరియు ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా స్థాపనను జరుపుకుంటున్న ఎంతో ఆనందం గా ఉంది అన్నారు,అలాగే అందరికీ సరసమైన, మరియు నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగాఎన్ ఎస్ యు ఐ నిలుస్తుంది అని తెలిపారు. విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ ముందుండిందని, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని గొల్ల జాన్ తెలిపారు. "ఎన్.ఎస్.యూ.ఐ ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంగునూరి కిషోర్ రెడ్డి, తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు కె.పృథ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

# పంట పండించే ఏ రైతు కూడా నకిలి విత్తనాలతో మోసపోకుండా చూడాలి


## జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

## ప్రజలలో పోలీస్ వ్యవస్థ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా విధులు నిర్వహించాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం)పంట పండించే ఏ రైతు నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ పై ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా లోకి నకిలీ విత్తనాలు రావడం గానీ, వినియోగం కానీ జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పాటు గౌరవ రాష్ట్ర డీజీపి రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీ లతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు, నేరాల నియంత్రణ , శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఐ- రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా కానీ జరగకుండా పూర్తీగా నియంత్రించాలని , అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని, అవసరం ఐతే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ సీడ్స్ తో మోసపోకుండా చూడాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘా తో పాటు తనిఖీలు నిర్వహించాలని మరియు నకిలీ సీడ్స్ పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను, పోలీస్ మాన్ పవర్ ను మాక్సిమం ఉపయోగించుకోవాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదం ను ఎస్ హెచ్ ఓ స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తం లో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చేయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియా లో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామ లలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళ ల పై జరిగే నేరాలు, వేధింపుల పై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్ లు అడిన, ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా ,వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలోడి.ఎస్పి వై మొగులయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టంగుటూరి శ్రీను, రవి బాబు, టాటా బాబు , సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై, ట్రైనీ ఎస్సై లు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో రామిరెడ్డి సేవలు అద్భుతం







కొత్తకోట, ఏప్రిల్ 9(ప్రభాత ఉదయం) ఉపాధ్యాయ వృత్తిలో పామాపురం గ్రామానికి చెందిన పటేల్ గవిని రాంరెడ్డి సేవలు మరువలేనివని మాజీ జెడ్పిటిసి రావుల జితేందర్ నాథ్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎం. భీమ్ రెడ్డి,సి డి సి మాజీ చైర్మన్ ఎం చంద్రశేఖర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. బుధవారం రాంరెడ్డి సొంత గ్రామమైన పామపురంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాలమూరు పట్టణంలోని షాషాబ్ గుట్టలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ రామి రెడ్డి పదవి విరమణ సన్మాన సభ వారి సొంత గ్రామం అయిన పామాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షుడిగా రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయుడు ఖాజా మైనద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని,ఈ వృత్తిలో ఉన్న గౌరవం మర్యాద ఏ వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలలో అంకితభావంతో పనిచేసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు కోసం బంగారు బాటలు వేసిన ఘనత రామి రెడ్డికి దక్కుతుందని వారన్నారు. రామిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మూలమల్ల చక్రవర్ధన్ రెడ్డి, ఎం యుగంధర్ రెడ్డి ,తూమ్ పల్లి సర్పంచ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, రాంరెడ్డి కుటుంబ సభ్యులు, బాదం వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్.బాలకొండయ్య యాదవ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు, నవీన్ కుమార్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608